
ప్రభాత
ఉదయం
తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.
ఉదయం
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 4 | సంచిక: 86 | పేజీలు: 6 | వెల: రూ.3/- | గురువారం 9 జులై 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# ఖమ్మం జిల్లాలో గోద్రెజ్ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ కాంప్లెక్స్



## ఏర్పాటుపై సిఎంతో చర్చలు

**హైదరాబాద్, జులై 8 (ప్రభాత ఉదయం)**

తెలంగాణలోనే మొట్టమొదటి ప్రైవేట్ సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స త్వరలో ప్రారంభం కానుంది. కమ్మం జిల్లాలో ఏర్పాటు కానున్న దీనిపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో గోద్రేజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ ప్రెసిడెంట్ రాకేశ్‌స్వామి, గోద్రేజ్ అగ్రోవెట్ ఆయిల్ పామ్ బిజినెస్ సీఈఓ సౌగతో నియోగి బుధవారం కలిశారు. గోద్రేజ్ ఆగ్రోవెట్ కంపెనీ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగు విస్తరణపైన ముఖ్యమంత్రికి నివేదిక అందజేశారు. ఈ నేపథ్యంలో పలు కీలక అంశాలపైన సీఎం చర్చించారు. ఖమ్మం జిల్లాలో రూ.300 కోట్ల పెట్టుబడితో ఏర్పాటవుతున్న ఈ ప్రాజెక్ట ద్వారా 700 మందికి పైగా ఉపాధి లభించనుంది. ఆయిల్ పామ్ ప్రాసెసింగ్, నర్సరీ, ఆర్ అండ్ డీ కేంద్రం, సీడ్ గార్డెన్ ఏర్పాటు కోసం ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం గుబ్బగుర్తి గ్రామంలో 113.5 ఎకరాల ..మిగతా 2లో



## కెనడా హైకమిషనర్ క్రిస్ కూటర్‌తో రేవంత్‌రెడ్డి భేటీ

2లో..

# పేదవాళ్ల ఆత్మగౌరవానికి చిహ్నం ఇందిరమ్మ ఇండ్లు


### ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సంక్షేమ పథకాల అమలు.

### రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.... ర్యాలంపాడులో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 8(ప్రభాత ఉదయం)**

పేదవాళ్ల ఆత్మగౌరవానికి చిహ్నంగా ఇందిరమ్మ ఇండ్లు నిలుస్తాయని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం ధరూర్ మండలం ర్యాలంపాడు పునరావాస గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడల శాఖల మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. గ్రామానికి చేరుకున్న మంత్రులకు గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్






రెడ్డి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పుష్పగుచ్చాలు అందజేసి, శాలువాలతో సన్మానించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మేల తాళాలతో, బాణసంచా కాలుస్తూ ముఖ్య అతిథులను ఘనంగా స్వాగతించారు. ఇందిరమ్మ ఇండ్ల శిలాఫలకాన్ని ప్రారంభించిన మంత్రి పలువురు లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి రిబ్బన్ కట్ చేసి ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించారు. గ్రామంలో మొత్తం 26 మంది లబ్ధిదారులు గృహప్రవేశాలు చేసుకోగా ప్రజాప్రతినిధులు గ్రామానికి చెందిన సరోజ, గోవిందమ్మ, విశాలాక్షి, జయమ్మ ఇండ్లను ప్రారంభించి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో పాటు స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గృహప్రవేశాలు చేసుకున్న లబ్ధిదారులకు కానుకలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అధ్యక్షతన గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి ప్రసంగిస్తూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు పూర్తి చేసుకుందని, పాలమూరు బిడ్డే మన ముఖ్యమంత్రి కావడం గర్వకారణమన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సంక్షేమ పథకాలను అర్హులందరికీ అమలు చేస్తున్నట్లు తెలిపారు. తమ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలే కాకుండా కొత్త కార్యక్రమాలను కూడా అమలు చేసి ప్రజలకు చేరువ కావడం జరిగిందన్నారు. మొదటి విడతలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని, రెండో విడతలోను అర్హులైన వారందరికీ ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం రూ.5 లక్షల సాయం అందజేస్తుందన్నారు. మూడు, నాలుగు విడతల్లోనూ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. ఇటీవల కొనుగోలు కేంద్రాల వద్ద తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం రైతుల నుంచి కొనుగోలు చేసి వారి ఖాతాల్లో ..మిగతా 2లో




# ప్రధానమంత్రి మోదీ రెండు రోజుల ఆస్ట్రేలియా పర్యటన

**న్యూఢిల్లీ, జులై 8 (ప్రభాత ఉదయం)**

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం ఆస్ట్రేలియా చేరుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు పలు కీలక సమావేశాల్లో ఆయన పాల్గొననున్నారు. ఆస్ట్రేలియా ప్రధానమంత్రి ఆంథోనీ అల్బనీస్‌తో ప్రధాని మోదీ ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. భారత్–ఆస్ట్రేలియా వార్షిక నేతల శిఖరాగ్ర సదస్సులో భాగంగా ఇరు దేశాల ప్రధానులు పలు కీలక అంశాలపై చర్చించనున్నారు.ముఖ్యంగా రక్షణ , ప్రాంతీయ భద్రత, వాణిజ్యం వంటి వ్యూహాత్మక రంగాలలో సహకారాన్ని పెంపొందించు కోవడంపై ఇరు దేశాల అధినేతలు దృష్టి సారించనున్నారు. వీటితో పాటు క్రిటికల్ మినరల్స్, యురేనియం సరఫరా, స్వచ్ఛ ఇంధనంపై కూడా చర్చలు జరగనున్నాయి. మెల్‌బోర్న్ నగరంలో భారీ ఎత్తున ఏర్పాటు చేయనున్న ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని, అక్కడ నివసిస్తున్న వేలాది మంది ప్రవాస భారతీయులను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించనున్నారు. ప్రధాని పర్యటనకు ముందు ఆన్‌లైన్ లో వచ్చిన కొన్ని బెదిరింపులు, నిరసనల హెచ్చరికల నేపథ్యంలో ఆస్ట్రేలియా ప్రభుత్వం అప్రమత్తమైంది. ప్రధాని మోదీ పర్యటించే ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆస్ట్రేలియా భద్రతా విభాగాలు అత్యంత కట్టుదిట్టమైన, నిఘా నీడతో కూడిన భద్రతా ఏర్పాట్లను పూర్తి చేశాయి.



# మరోసారి నిప్పుల కొలిమిగా పశ్చిమాసియా

- ఇరాన్ అమెరికాల మధ్య మళ్లీ భీకర దాడులు
- పరస్పర దాడులతో గల్ఫ్ దేశాల్లో సైరన్ల మోత
- అమెరికా దాడులకు ప్రతిగా ఇరాన్ ప్రతిదాడులు
- హర్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌకలపై దాడులకు ప్రతిస్పందన





**న్యూఢిల్లీ, జులై 8 (ప్రభాత ఉదయం)**

పశ్చిమాసియాలో మళ్లీ అగ్గి రాజుకుంటోంది. పశ్చిమాసియా మరోసారి నిప్పుల కొలిమిగా మారింది. అమెరికా–ఇరాన్ పరస్పర దాడులతో గల్ఫ్ దేశాల్లో సైరన్ల మోత మోగుతోంది. అగ్రరాజ్య దాడులపై తీవ్రంగా మండిపడ్డ టెహ్రాన్ ప్రతీకార దాడులు మొదలుపెట్టింది. బహ్రెయిన్, కువైట్‌లో అమెరికాకు చెందిన 85 సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని క్షిపణులు ప్రయోగించింది. హర్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌకలపై దాడులకు ప్రతిస్పందనగా ఇరాన్ వైమానిక ..మిగతా 2లో



విలేకరుల సమావేశంలో హత్య కేసుకు సంబందించి నిందితుల వివరాలను వెల్లడిస్తున్న కూకట్ పల్లి డిసిపి రితిరాజ్..

### ఆస్తి వ్యామోహం..

# అక్రమ సంబంధం:

### మియాపూర్ 'మిస్సింగ్ కేస్' వెనుక రెండో భార్య ఘాతుకం!

### ప్రియుడితో కలిసి భర్తను నిద్రలోనే మట్టుబెట్టిన కిరాతకురాలు

### మహారాష్ట్రలో శవాన్ని తగులబెట్టి.. మియాపూర్‌లో మిస్సింగ్ డ్రామా

### పోలీసుల నిఘాకు భయపడి లొంగిపోయిన నిందితులు: వీడిన వ్యాపారి పెంతేష్ హత్య మిస్టరీ!

### కాళేశ్వరాన్ని అప్పగిస్తానన్న రేవంత్ సవాల్‌ను

# స్వీకరించిన హరీష్ రావు

- కాళేశ్వరంపై కెసిఆర్‌తో చర్చలకు రేవంత్ సరిపోడన్న హరీష్ రావు
- కాళేశ్వరాన్ని అప్పగిస్తానన్న రేవంత్ సవాల్‌ను స్వీకరించిన హరీష్ రావు
- గోదావరిలో నీళ్లు ఉన్నా ఎత్తిపోయక పోవడం క్రిమినల్ నెగ్లిజెన్స్
- చంద్రబాబు కోసమే గోదావరి నీళ్లు వదిలేస్తున్నారు
- చెరువుల ఎండిపోతున్నా నీళ్లు ఎత్తి పోయరా
- దేవాదుల ప్రాజెక్టు నుంచి కూడా నీళ్లు ఎత్తి పోయడం లేదు
- మీడియా సమావేశంలో మాజీమంత్రి హరీష్ రావు ఫైర్




**హైదరాబాద్, జులై 8 (ప్రభాత ఉదయం)**

గోదావరిలో నీళ్లు ఉన్నా ఎత్తిపోయకపోవడం క్రిమినల్ నెగ్లిజెన్స్ కిందకి వస్తుందని.. మిమ్మల్ని ఉరి తీసినా తప లేదని సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఫైర్ అయ్యారు. గురువు చంద్రబాబుకు దక్షిణ చెల్లించడానికే గోదావరి నీళ్లను వదిలేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ చంద్రబాబుకు గురుదక్షిణ చెల్లించేందుకే సీఎం రేవంత్ రెడ్డి నీటిని కిందకి వదులు తున్నాడన్నారు. ధర్మసాగర్, రామప్ప చెరువులు ఖాళీగా ..మిగతా 2లో

# తెలంగాణకు నేడు కేంద్రం మంత్రి నడ్డా

**హైదరాబాద్, జులై 8 (ప్రభాత ఉదయం)**

కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా గురువారం తెలంగాణలో పర్యటించనున్నారు. పలు కార్యక్రమాలకు ఆయన హాజరుకానున్నారు. ఈ మేరకు నడ్డా పర్యటన షెడ్యూల్ ఖరారైంది. గురువారం ఉదయం 10:55 నిమిషాలకు శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకోనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు బీబీనగర్ ఎయిమ్స్‌కు వెళ్లనున్నారు. మధ్యాహ్నం 12 నుంచి 1:30 గంటల వరకు ఎయిమ్స్‌పై సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. 2:45 నుంచి బీబీనగర్ ఎయిమ్స్ నుంచి బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి బయల్దేరనున్నారు.



# పేదవాళ్ల ఆత్మగౌరవానికి చిహ్నం ఇందిరమ్మ ఇండ్లు



మొదటి పేజీ తరువాయి...

వారం రోజుల్లోనే డబ్బులు జమ చేయడం జరిగిందన్నారు. గద్వాల నియోజకవర్గంలో వివిధ మండలాల్లో తహసిల్దార్ కార్యాలయాల నూతన భవనాల నిర్మాణాలకు ఈ వేదికపై నుంచి మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడల శాఖల మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ముంపు గ్రామాల ప్రజలు దేవుళ్ళతో సమానమని, వారి త్యాగం వెలకట్టలేనిదని కొనియాడారు. పునరావాస కేంద్రాల్లో నిర్వాసితులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. ముంపు గ్రామాల ప్రజల సహకారంతోనే ప్రాజెక్టులను నిర్మించుకొని లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. పార్టీలకు, వర్గాలకు అతీతంగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి, నిర్మించుకునేందుకు సహకారం అందిస్తున్నామన్నారు. గుడిసెలు, పెంకుటిల్లు ఉన్న వారికి కూడా పక్కా గృహాలు నిర్మించుకునేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని వర్తింపజేయనున్నట్లు చెప్పారు. గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ ర్యాలంపాడు రిజర్వాయర్ నిర్మాణంతో 1.80 లక్షల ఎకరాలకు సాగునీరు అందించామంటే ఆ ఘనత నిర్వాసితులైన ఈ గ్రామస్తులదేనని ప్రశంసించారు. ఆలూరు, గుడ్డెం దొడ్డి, చిన్నోనిపల్లి వంటి ముంపు గ్రామాల బాధితుల కష్టాలు తీర్చేందుకు పునరావాస కేంద్రాల్లో అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. అందులో భాగంగానే ర్యాలంపాడు పునరావాస గ్రామంలో 236 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయించడం జరిగిందన్నారు. పునరావాస గ్రామాల్లో నివసించే ప్రజలందరికీ ప్రభుత్వం అండగా నిలబడి, అవసరమైన సహకారం అందిస్తుందన్నారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. అందులో భాగంగానే ఇటీవల మహిళా సంఘాల ద్వారా బస్సులను కొనుగోలు చేసి ఆడపడుచులు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున రుణాలను మంజూరు చేసిందన్నారు. రాష్ట్ర గొర్రెలు, మేకలు అభివృద్ధి కార్పొరేషన్ చైర్పర్సన్ సరిత మాట్లాడుతూ పేదవాళ్ల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టడం గర్వకారణం అన్నారు. ర్యాలంపాడుతో పాటు జిల్లాలోని ఇతర పునరావాస గ్రామాల్లోని ప్రజలందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తెల్ల రేషన్ కార్డు ఉన్నవారందరికీ సన్న బియ్యం, తదితర కార్యక్రమాలతో ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ధరూర్ మండల మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి గ్రామ సమస్యలపై ప్రసంగించి, పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి అందజేశారు. అనంతరం ముఖ్య అతిధులు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. అలాగే 62 స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.5.74 కోట్ల విలువైన ఇందిర మహిళా శక్తి బ్యాంకు లింకేజీ రుణాల చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పీ శ్రీనివాసరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, డిసిసి అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి, గద్వాల మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు, గద్వాల మున్సిపల్ చైర్పర్సన్ తుమ్మల జయలక్ష్మి, గ్రామ సర్పంచి వెంకటరామిరెడ్డి, అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ కుమార్ రెడ్డి, రాజ్ కుమార్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నేతలు, గ్రామస్తులు, పాల్గొన్నారు

## ఆస్తి వ్యామోహం.. అక్రమ సంబంధం:

# మియాపూర్ 'మిస్సింగ్ కేస్' వెనుక రెండో భార్య ఘాతుకం!

**శేరిలింగంపల్లి : జూలై, (ప్రభాతఉదయం)**


పవిత్రమైన బంధాలు పడగెత్తుతున్నాయి.. నూరేళ్ల తోడుండాల్సిన భార్యే యముడిగా మారుతోంది. కేవలం క్షణిక సుఖాలు, ఆస్తిపై మోహంతో కట్టుకున్న భర్తను కాలరాస్తున్న నయా రాక్షసుల ఉదంతాలు సమాజాన్ని నివ్వెరపరుస్తున్నాయి. మియాపూర్‌లో గత కొన్ని నెలల క్రితం మిస్సింగ్ కేసుగా నమోదైన ఓ వ్యక్తి అదృశ్యం ఉదంతం.. భార్యే ప్రియుడితో కలిసి చేసిన దారుణ హత్యగా తేలడం సైబరాబాద్ పరిధిలో తీవ్ర కలకలం రేపుతోంది. అక్రమ సంబంధానికి అడ్డంగా ఉన్నాడనే నెపంతో భర్తకు నిద్రమాత్రలిచ్చి, ఆపై ఊపిరాడకుండా చేసి చంపిన భార్య ఘాతుకం పోలీసుల దర్యాప్తులో ఎట్టకేలకు వెలుగుచూసింది. మహారాష్ట్రలో సగం కాలిన శవం.. ఇక్కడ మిస్సింగ్ డ్రామా! పోలీసుల కథనం ప్రకారం.. మియాపూర్‌కు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి మల్లాని పెంతేష్‌కు సత్యావతి రెండో భార్య. పెంతేష్ రియల్ ఎస్టేట్ వ్యాపారంలో రెండు చేతుల సంపాదించాడు. ఆస్తి కోసమే రెండో పెళ్లి చేసుకున్న సత్యవతి. వివాహం అనంతరం సత్యవతికి మధుసూదన్ రెడ్డి అనే వ్యక్తితో అక్రమ సంబంధం ఏర్పడింది. ఈ బంధానికి భర్త పెంతేష్ అడ్డుగా ఉన్నాడని, ఎలాగైనా అతడిని వదిలించుకుంటే ఆస్తి మొత్తం తమకే దక్కుతుందని సత్యావతి, మధుసూదన్ రెడ్డి స్నేహితుడు దిద్దే రాజేష్ కుమార్ తో కలసి పథకం వేశారు. గత ఏడాది నవంబర్ 18 రాత్రి నిందితులు తమ స్కెచ్‌ను అమలు చేశారు. మొదట పెంతేష్‌కు నిద్రమాత్రలు ఇచ్చి స్పృహ కోల్పోయేలా చేశారు. ఆ తర్వాత దిండుతో ముఖంపై నొక్కి ఊపిరాడకుండా చేసి దారుణంగా హత్య చేశారు. అంతటితో ఆగకుండా, ఈ కిరాతక చర్య ఎవరికీ తెలియకుండా ఉండేందుకు పెంతేష్ శవాన్ని రాత్రికి రాత్రే పొరుగు రాష్ట్రమైన మహారాష్ట్ర సరిహద్దుకు తరలించారు. అక్కడ నిర్మానుష్య ప్రాంతంలో శవంపై పెట్రోల్ పోసి తగులబెట్టేసి ఏమీ తెలియనట్టు తిరిగి వచ్చేశారు.


**'పాపం పండింది'.. చట్టానికి దొరికిపోయారు!**

హత్య అనంతరం నిందితురాలు సత్యావతి ఏమీ తెలియనట్టుగా మియాపూర్ పోలీసు స్టేషన్‌లో తన భర్త కనిపించడం లేదంటూ 'మిస్సింగ్ కేసు' పెట్టి డ్రామా ఆడింది. అయితే మహారాష్ట్రలో సగం కాలిన గుర్తుతెలియని శవం లభ్యం కావడం, ఇటు మియాపూర్ పోలీసుల విచారణ ముమ్మరం కావడంతో నిందితుల్లో వణుకు మొదలైంది.


టెక్నికల్ ఎవిడెన్స్, కాల్ డేటా ఆధారంగా పోలీసుల నిఘా తమపై తీవ్రమవడాన్ని గమనించిన సత్యావతి, ఆమె ప్రియుడు మధుసూదన్ రెడ్డి ఇక తప్పించుకోలేమని భావించి పోలీసుల ముందు లొంగిపోయారు. ఆస్తి, అక్రమ సంబంధం కోసమే ఈ దారుణ హత్యకు పాల్పడినట్లు సైబరాబాద్ పోలీసులు నిర్ధారించారు. నిందితులను అదుపులోకి తీసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు. కట్టుకున్న భర్తను కాలయముడై బలితీసుకున్న ఈ ఘటన స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది. మియాపూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కూకట్పల్లి డిసిపి రీతిరాజ్ నిందితుల వివరాలను విలేకరుల సమావేశంలో వెల్లడించారు. కేసు దర్యాప్తు చేసి నిందితులను పట్టుకున్న పోలీస్ అధికారులను సిబ్బందిని అనుభవం అందించే ప్రత్యేక క్యాష్ రివార్డులు అందించారు.

# ఏసీ గదుల సమీక్షలు వర్సెస్ రోడ్లపై నరకం: ఐటీ కారిడార్‌లో 'ట్రాఫిక్' కన్నీళ్లు!





బుధవారం హైటెక్ సిటీ రోడ్లపై ఉన్న ట్రాఫిక్ ఫోటోలు..



ట్రాఫిక్ జాయింట్ సీపీ ఉన్నత అధికారులతో నిర్వహిస్తున్న సమీక్ష

## పేపర్‌పై ప్లాన్లు సూపర్... రోడ్డెక్కితే ఐటీ జనాల ప్రాణాలు గాల్లో దీపాలే!

## జాయింట్ సీపీ గారూ... ఒక్కసారి 'పీక్ అవర్స్'లో కార్ పక్కన పెట్టి బైక్‌పై ప్రయాణించండి సార్!

**శేరిలింగంపల్లి : జూలై 8, (ప్రభాత ఉదయం)**

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ మెయిన్ కాన్ఫరెన్స్ హాల్... చల్లటి ఏసీ గదిలో... చేతిలో రిపోర్టులు... స్క్రీన్‌పై పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్లు... వాహనాల లెక్కింపు (వెహికల్ కౌంటింగ్), జియో ట్యాగింగ్, కార్‌పూలింగ్ అంటూ ఉన్నతాధికారుల మేధోమథనం! వినడానికి ఇవన్నీ చాలా అద్భుతంగా, కార్పొరేట్ స్థాయిలో ఉన్నాయి. సైబరాబాద్ జాయింట్ సీపీ (ట్రాఫిక్) సన్ ప్రీత్ సింగ్ శేరిలింగంపల్లి జోన్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశం సారాంశం ఇది. కానీ ఇదే సమయంలో... ఆ కాన్ఫరెన్స్ హాల్‌కు కొన్ని కిలోమీటర్ల దూరంలో ఉన్న హైటెక్ సిటీ, మాదాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం రహదారులపై సగటు ఐటీ ఉద్యోగి నరకం చూస్తున్నాడు. "సమీక్షలు సరే సారూ... ఒక్కసారి మీ కాన్వాయ్ పక్కన పెట్టి, సామాన్యుడిలా మా పీక్ అవర్స్‌లో ఈ రోడ్లపై ప్రయాణించి చూడండి... అప్పుడు తెలుస్తుంది మా గుండెకోత!" అంటూ ఐటీ కారిడార్ ప్రయాణీకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వారం రోజుల పాటు ఏయే సమయాల్లో ఎన్ని వాహనాలు వస్తున్నాయో 'వెహికల్ కౌంటింగ్' సర్వే చేయాలని ఆదేశించారు. అయితే, ప్రతిరోజూ ఐటీ కారిడార్‌లో ప్రయాణించే ఉద్యోగులు అంటున్నది ఒక్కటే వాహనాల సంఖ్యను లెక్కించడానికి సర్వేలు ఎందుకు? ఏ ఐటీ హబ్ ముందో నిలబడితే లక్షల వాహనాలు సముద్రంలా ముంచెత్తుతున్నట్టు కనిపిస్తాయి. మాకు కావాల్సింది లెక్కలు కాదు, కదలిక! ఉదయం ఆఫీసులకు టైమ్ అయిపోతుంటే కిలోమీటర్ల మేర నిలిచిపోయే వాహనాలు, సాయంత్రం అలసిపోయి ఇంటికి వెళ్దామంటే కదల్లేని ట్రాఫిక్ జామ్‌లు ఉద్యోగుల మానసిక ప్రశాంతతను దెబ్బతీస్తున్నాయి. ఇంట్లో పిల్లలతో గడపాల్సిన సమయాన్ని, ఆఫీసులో ప్రొడక్టివ్‌గా ఉండాల్సిన ఎనర్జీని రోడ్లపైనే ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద తగలబెట్టేస్తున్నామని ఉద్యోగులు వాపోతున్నారు.

**కార్ పూలింగ్' సలహాలు బాగున్నాయి... మరి 'పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్' ఏది?**

ఐటీ ఉద్యోగులు కార్ పూలింగ్ చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. వినడానికి ఇది పర్యావరణహితంగా ట్రాఫిక్ తగ్గే మార్గంగా అనిపించినా, క్షేత్రస్థాయిలో ఐటీ ఉద్యోగుల లాగ్-ఇన్, లాగ్-అవుట్ సమయాలు వేర్వేరుగా ఉంటాయి. "కార్ పూలింగ్ చేయాలన్నా, మెట్రో లేదా బస్సుల్లో వెళ్లాలన్నా లాస్ట్ మైల్ కనెక్టివిటీ (మెట్రో స్టేషన్ నుండి ఆఫీస్ వరకు) దారుణంగా ఉంది. సరైన ఫుట్‌పాత్‌లు లేవు, పెలికాన్ సిగ్నల్స్ పనిచేయవు. రోడ్డు దాటాలంటే ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకోవాలి. ముందు మౌలిక వసతులు సరిచేయకుండా మాకు నీతులు చెబితే ఎలా?"

**మాల్స్, ఆసుపత్రుల వద్ద నో-పార్కింగ్ మాఫియా!**

పెద్ద పెద్ద షాపింగ్ మాల్స్, మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్, పేరున్న విద్యాసంస్థల వద్ద రద్దీ సమయాల్లో ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారుతోంది. వీటికి అనుమతులు ఇచ్చేటప్పుడు పార్కింగ్ స్థలాల నిబంధనలు ఏం చూశారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మాల్స్ లోపల పార్కింగ్ ఫీజులకు భయపడో, స్థలం లేకో రోడ్లపైనే వాహనాలు నిలపడం వల్ల ప్రధాన రహదారులు ఇరుకుగా మారుతున్నాయి. అధికారులు వీటిపై కేవలం 'అధ్యయనం' కాకుండా, తక్షణమే కఠినమైన జరిమానాలు, చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. దీనికి తోడు హైటెక్ సిటీతోపాటు చుట్టూ అనేక కార్పొరేట్ స్కూల్స్ ఉండడం విద్యార్థులను తీసుకెళ్లి తీసుకొచ్చే బస్సుల వలన మరింత ట్రాఫిక్ కి ఇబ్బందికరంగా మారుతుంది. రోడ్లు చిన్నగా బస్సులు పెద్ద ఉండడంతో యూటర్న్ దగ్గర భారీగా ట్రాఫిక్ స్తంభించిపోతుంది. ఒక్క బస్సు యూటర్న్ చేసుకునే టైంకి వందలాది వాహనాలు సిగ్నల్ వద్ద ఇరుక్కుపోతున్నాయి. సరైన రోడ్లు లేకపోవడంతో పాటు తవ్వేసిన గుంతలు ఐటీ ఉద్యోగులకు ప్రయాణకుడికి ఇబ్బందికరంగా మారాయి. డ్రంక్ అండ్ డ్రైవ్' ఒకటే కాదు.. రాంగ్ రూట్ డ్రైవింగ్, ఫుట్‌పాత్ ఆక్రమణలపై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్న జాయింట్ సీపీ నిర్ణయం ఖచ్చితంగా అభినందనీయం. కానీ ఐటీ కారిడార్‌లో రోజువారీ ట్రాఫిక్‌ను నరకంగా మార్చేవి మరికొన్ని ఉన్నాయి. సిగ్నల్ దాటడానికి బద్ధకించి వందలాది బైకులు రాంగ్ రూట్‌లో దూసుకురావడం వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. మెట్రో స్టేషన్ల కింద, జంక్షన్ల వద్ద ఆటోలను నిబంధనలకు విరుద్ధంగా నిలిపి ఉంచడం వల్ల సగం రోడ్డు బ్లాక్ అవుతోంది. యు టర్న్‌ల గందరగోళం మారింది. ట్రాఫిక్ నియంత్రణ పేరిట ఎక్కడపడితే అక్కడ పెట్టిన యూ-టర్న్‌ల వల్ల కిలోమీటర్ల మేర అదనంగా ప్రయాణించాల్సి వస్తోంది.

**క్షేత్రస్థాయికి వస్తేనే 'కన్నీళ్లు' కనిపిస్తాయి!**

పోలీస్ ఉన్నతాధికారులు ఏసీ కాన్ఫరెన్స్ హాళ్లలో కూర్చుని మ్యాప్‌లు, గ్రాఫ్‌లు చూస్తే ట్రాఫిక్ సమస్య తీవ్రత అర్థం కాదు. సైబరాబాద్ ట్రాఫిక్ విభాగం తన శైలిని మార్చుకోవాలి. ఉన్నతాధికారులు కనీసం వారానికి ఒక రోజైనా.. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా, సామాన్య ప్రయాణీకుల్లా పీక్ అవర్స్‌లో హైటెక్ సిటీ రోడ్లపై ప్రయాణించాలి. డ్యూటీలో ఉన్న ట్రాఫిక్ కానిస్టేబుళ్లకు నీడ, రక్షణ కల్పిస్తూనే, వారు కేవలం చలానాల లెక్కింపుకే పరిమితం కాకుండా ట్రాఫిక్ క్లియరెన్స్‌పై దృష్టి పెట్టేలా చూడాలి. అప్పుడే ఐటీ ఉద్యోగుల, సామాన్య ప్రజల నిజమైన 'బాధ' మీకు అర్థమవుతుంది. పేపర్ల మీద ప్రాజెక్టులు కాదు సార్ మాకు రోడ్ల మీద ప్రశాంతమైన ప్రయాణం కావాలిని సగటు ప్రయాణికుడు కోరుకుంటున్నాడు.

## కెనడా హైకమిషనర్ క్రిస్ కూటర్‌తో

# రేవంత్‌రెడ్డి భేటీ

**హైదరాబాద్, జులై 8 (ప్రభాత ఉదయం)**

కెనడా హైకమిషనర్ క్రిస్ కూటర్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. తెలంగాణలో పెట్టుబడులు పెంచేందుకు కెనడా ప్రతినిధులు ఆసక్తి చూపించారు. మూసీ రివర్‌ఫ్రంట్, మెట్రో విస్తరణ, ఫ్యూచర్ సిటీపై కెనడా ప్రతినిధులతో సీఎం కీలక చర్చలు జరిపారు. సీఎం నేతృత్వంలోని తెలంగాణ బృందం కెనడాలో పర్యటించాలని ప్రతినిధులు ఆహ్వానం పలికారు. తెలంగాణ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌కు కెనడా కంపెనీలకు సీఎం ఆహ్వానం పలికారు. హరిత ఆర్థిక వ్యవస్థ, సౌర విద్యుత్ రంగాల్లో కెనడా సహకారం కోరిన సీఎం రేవంత్. హైదరాబాద్‌లో కెనడా యూనివర్సిటీల మల్టీ-క్యాంపస్ ఏర్పాటు ప్రతిపాదన చేశారు. ఐటీ, లైఫ్ సైన్సెస్, డిఫెన్స్, ఏరోస్పేస్‌లో తెలంగాణ పురోగతిని ముఖ్యమంత్రి వివరించారు. తెలంగాణపై కెనడా కంపెనీల విశ్వాసం పెరుగుతోందని సీఎం రేవంత్, క్రిస్ కూటర్ తెలిపారు. ఉద్యోగాల కల్పన, పెట్టుబడుల ఆకర్షణలో తెలంగాణను హైకమిషనర్ ప్రశంసించారు. ఇంధనం, పట్టణాభివృద్ధి, డిఫెన్స్ రంగాల్లో కెనడా ట్రేడ్ డెలిగేషన్ త్వరలో తెలంగాణకు రానుందని వివరించారు. తెలంగాణ అభివృద్ధికి అన్నివిధాలా సహకరిస్తామని కెనడా ప్రతినిధులు హామీ ఇచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డిని అంతర్జాతీయ ప్రతినిధులు కలిశారు. నిలి గిల్బర్ట్, మహేశ్ కొండూరు అమిత్ మెహ్రా ,దిలెక , థామస్ ఫ్రోలిక, సెంథిల్ తొండమాన్, సీఎంని కలిసిన వారిలో ఉన్నారు.

## ఖమ్మం జిల్లాలో గోద్రెజ్ ఆధ్వర్యంలో

# ఆయిల్ పామ్ కాంప్లెక్స్

మొదటి పేజీ తరువాయి...

భూమిని గోద్రెజ్ అగ్రోవెట్ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. సీడ్ గార్డెన్ కోసం అదనంగా 35 నుంచి 40 ఎకరాల భూమిని కేటాయించాలని ప్రభుత్వాన్నిఈ సంస్థ కోరింది. ప్రాసెసింగ్ మిల్ కోసం రోడ్డును విస్తరించాలని ముఖ్యమంత్రిని ఈ సంస్థ ప్రతినిధులు కోరారు. టీజీఐఐసీ ఆధ్వర్యంలో రోడ్డు విస్తరణ చేపట్టాలని సంబంధిత అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

# మరోసారి నిప్పుల కొలిమిగా పశ్చిమాసియా

మొదటి పేజీ తరువాయి...

రక్షణ వ్యవస్థలు, తీరప్రాంత నిఘా వ్యవస్థలపై అమెరికా వైమానిక దాడులు చేసింది. దీనిపై ఐఆర్‌జీసీ తీవ్రంగా స్పందించింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని అగ్రరాజ్యం ఉల్లంఘించిందని ఆరోపించింది. దీనికి తాము కూడా ప్రతీకారం తీర్చుకుంటామని, అందుకే ఈ తాజా ఆపరేషన్ చేపట్టినట్లు వెల్లడించింది. బహ్రెయిన్ లోని యూఎస్ ఫిఫ్త్ ఫ్లీట్, కువైట్‌లోని అలీ అల్ సలేమ్ ఎయిర్ బేస్ సహా అగ్రరాజ్యానికి చెందిన 85 కీలక మిలిటరీ స్థావరాలను టార్గెట్ చేసినట్లు పేర్కొంది. వాటిపై క్షిపణులు, డ్రోన్లను ప్రయోగించినట్లు తెలిపింది. బుషెహర్‌లో అమెరికా అత్యాధునిక డ్రోన్ ఎంక్యూ-9ను కూల్చినట్లు ఐఆర్‌జీసీ వెల్లడించింది. ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలు జరుగుతోన్న వేళ ఈ ఉద్రిక్తతలు చోటుచేసుకోవడం గమనార్హం. దీనిపై ఐఆర్‌జీసీ స్పందిస్తూ తమ చారిత్రక కార్యక్రమాన్ని మరుగున పడేసేందుకు వాషింగ్టన్ ప్రయత్నిస్తోందని దుయ్యబట్టింది. తాజా దాడులపై ఇరాన్ స్పీకర్ ఘాలిబఫ్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. వేధింపులు, బెదిరింపుల శకం ముగిసింది. ఇక మేం తలొగ్గబోం. అమెరికాతీవ్ర ఉల్లంఘనలకు పాల్పడుతోంది. ఆ దేశం ఎంత ఒత్తిడి చేసినా టెహ్రాన్ లొంగిపోదని రాసుకొచ్చారు. ఇరాన్‌పై ఈసారి అతిపెద్ద దాడి జరిపినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. దాదాపు 80కి పైగా లక్ష్యాలపై అత్యంత కచ్చితత్వంతో దాడులు చేసినట్లు తెలిపింది. టెహ్రాన్ కమాండ్, కంట్రోల్ నెట్‌వర్క్‌లు, కోస్టల్ రాడార్ సైట్లు, యాంటీ షిప్ మిసైల్ సామర్థ్యాలు, గగనతల రక్షణ వ్యవస్థలను లక్ష్యంగా చేసుకున్నట్లు పేర్కొంది. ఈ దాడుల్లో ఐఆర్‌జీసీకి చెందిన 60 చిన్న బోట్లు ధ్వంసమైనట్లు వెల్లడించింది. కాగా.. ప్రస్తుతం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నాటో శిఖరాగ్ర సదస్సు కోసం తుర్కియేలో ఉన్నారు. అక్కడి నుంచే ఇరాన్‌పై తాజా దాడులకు ఆయన ఆదేశాలిచ్చినట్లు సమాచారం. మొత్తంగా అమెరికా,ఇరాన్ పరస్పర దాడులతో మళ్లీ ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. ఇరాన్‌పై అమెరికా మరోసారి దాడులు చేసింది. హర్మూజ్ జలసంధిలో మూడు వాణిజ్య నౌకలపై దాడులు జరిగిన గంటల వ్యవధిలోనే ఇరాన్ సైనిక స్థావరాలు, నౌకాశ్రయాల మౌలిక సదుపాయాలపై విరుచుకుపడింది. ఈమేరకు యుఎస్ సెంట్రల్ కమాండ్ ఓ ప్రకటన విడుదల చేసింది. అంతర్జాతీయ జలమార్గంలో అమాయక పౌరులు ప్రయాణిస్తున్న వాణిజ్య నౌకలపై దాడులకు ఇరాన్ మూల్యం చెల్లించుకునేలా అమెరికా దళాలు ఈ దాడులు చేపట్టాయని పేర్కొంది. ఇరాన్ వైమానిక రక్షణ వ్యవస్థలు, తీరప్రాంత నిఘా వ్యవస్థలు, క్షిపణి నిల్వలు, డ్రోన్‌ల ప్రయోగ స్థావరాలను తమ సేనలు లక్ష్యంగా చేసుకున్నట్లు ఓ అమెరికా అధికారి తెలిపారు. ఇరాన్ నౌకాశ్రయాల మౌలిక సదుపాయాలపైనా దాడులు చేసినట్లు చెప్పారు. ఖేష్మ్, బందర్ అబ్బాస్‌లలో పేలుళ్ల శబ్దాలు వినిపించినట్లు ఇరాన్ ప్రభుత్వ మీడియా తెలిపింది. ఈ దాడులకు ముందే చమురు విక్రయాలకు సంబంధించి ఇరాన్ లైసెన్స్‌ను అమెరికా రద్దు చేసింది. హర్మూజ్‌లో ఇరాన్ చర్యలు ఆమోదయోగ్యం కావని, అందుకే లైసెన్స్‌ను రద్దు చేసినట్లు ఓ అమెరికా అధికారి తెలిపారు. ఈ చర్యను ఇరాన్ విదేశాంగశాఖ తీవ్రంగా ఖండించింది. ఇది తాత్కాలిక ఒప్పందాన్ని ఉల్లంఘించడమేనని పేర్కొంది. దీని పర్యవసానాలకు అమెరికా ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని చెప్పింది. ఇకపోతే బహ్రెయిన్, కువైట్‌పై బుధవారం ఇరాన్ దాడులు చేసింది. బహ్రెయిన్‌లో మిస్సైల్ అలర్ట్ సైరన్ మోగించారు. ఇరాన్‌పై మంగళవారం అమెరికా దాడులు చేసిన నేపథ్యంలో కౌంటర్‌గా ఇరాన్ అటాక్ చేసింది. అలర్ట్ సైరన్ మోగిన వెంటనే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని బహ్రెయిన్ ప్రకటన చేసింది. బహ్రెయిన్‌లో కానీ, కువైట్‌లో కానీ డ్యామేజ్ అయినట్లు ప్రస్తుతం ఎటువంటి సమాచారం లేదు. తాజాగా హోర్ముజ్ జలసంధిలో మూడు ఆయిల్ ట్యాంకర్లపై ఇరాన్ దాడి చేసింది. ఆ దాడులకు బదులుగా శక్తివంతమైన రీతిలో అమెరికా ప్రతిదాడి చేసింది. సుమారు 80 టార్గెట్లను ధ్వంసం చేశామని, దీంట్లో ఐఆర్జీసీకి చెందిన 60 బోట్లు ఉన్నట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ పేర్కొన్నది. ఖాసిమ్ దీవి, బందర్ అబ్బాస్, సిరిక ప్రాంతాలపై దాడులు జరిగినట్లు ఇరానీ మీడియా తెలిపింది. స్థానిక ప్రజలు గాయపడినట్లు తెలిసింది. అయితే హోర్ముజ్‌లో మూడు ట్యాంకర్లపై దాడికి తామే బాధ్యులమని ఇరాన్ ఇప్పటి వరకు ప్రకటించలేదు.

# కాళేశ్వరాన్ని అప్పగిస్తానన్న రేవంత్ సవాల్‌ను స్వీకరించిన హరీష్ రావు

మొదటి పేజీ తరువాయి...

ఉంటే ఎందుకు నింపడం లేదన్నారు. కాళేశ్వరం కింద ప్రాజెక్టుల్లో నీళ్లు నింపి రైతులకు ఇవ్వాలని ఎందుకు అనుకోవడం లేదన్నారు. ఈ రోజు కూడా సమ్మక్క సాగర్ బ్యారేజీలో 1,08,000 క్యూసెక్కుల వరద ప్రవాహం ఉంది. దేవాదుల ప్రాజెక్టు అన్ని ఫేజులు కలిపి ఒక్కరోజులో 2,542 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోయ వచ్చన్నారు. సాధారణంగా దేవాదుల మోటర్లు 71 మీటర్ల నీళ్లు ఉంటే పనిచేస్తాయి, కానీ ఇపడు 75 మీటర్ల నీళ్లు ఉన్నాయి. అంటే నీళ్లు ఉండి కూడా కావాలని ఎత్తిపోయడంలేదని ఆరోపించారు. దేవాదుల ప్రాజెక్టులో సగానికి పైగా మోటార్లు అసలు ఆన్ చేయలేదు. మీ నిర్లక్ష్యం వల్ల ఉమ్మడి వరంగల్ జిల్లాలో దాదాపు 80శాతం చెరువులు ఎండిపోయి ఉన్నాయన్నారు. మేడిగడ్డ దగ్గర బ్యారేజ్ కట్టొద్దని నిపుణులు ఎక్కడా చెప్పలేదని.. మేడిగడ్డ దగ్గర బ్యారేజ్ నిర్మించేందుకు అనుకూలంగానే ఉందని రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ నివేదిక ఇచ్చిందని హరీశ్ రావు స్పష్టం చేశారు. మేడిగడ్డ నుండి 160టీఎంసీల నీళ్లు మిడ్ మానేరు తీసుకువెళ్లేందుకు పరిస్థితులు అనుకూలిస్తాయా లేదా అన్న దాని గురించి మా కమిటీ వేశారని రిటైర్డ్ ఇంజనీర్లు చెప్పారు.



## తహసీల్దార్ కార్యాలయాన్ని నిర్మించాలని

# మంత్రికి వినతి

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 8(ప్రభాత ఉదయం)**

కేటిదొడ్డి తహసీల్దార్ కార్యాలయం ప్రస్తుతం విద్యాశాఖ ఎంఆర్సీ భవనంలో కొనసాగుతున్నది అక్కడ సౌకర్యం వంతంగా లేనందున్న వివిధ సమస్యలపై వచ్చే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ హన్మంతు, సర్పంచ్ సంఘం జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్, మండల నాయకులు ఉరుకుంద పేర్కొన్నారు. ఈమేరకు శాశ్వత భవనం ఏర్పాటు చేయాలని బుధవారం ధరూర్ మండలం ర్యాలంపాడు అర్ అండ్ ఆర్ సెంటర్ లో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ వేడుకల సందర్భంగా రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరికి మండల నాయకులు వినతిపత్రం అందజేశారు.సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగులేటి త్వరలో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



## ఎస్ఐఆర్‌ను పకడ్బందీగా నిర్వహించాలి

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,జులై08(ప్రభాత ఉదయం)**

ఎస్ఐఆర్ ను పకడ్బందీగా నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని బృందావన్ కాలనీలో కొనసాగుతున్న భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని బుధవారం తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు,రాజేంద్రనగర్ నియోజకవర్గ నాయకులు తోకల శ్రీనివాస్ రెడ్డి ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడి ప్రక్రియ పురోగతిని తెలుసుకున్నారు.ఎన్యుమరేషన్ ఫారంను సరైన విధంగా ఎలా నింపాలి,ఓటర్ల వివరాలను ఎలా నమోదు చేయాలి,అలాగే 2002 నాటి ఓటరు జాబితాను ఆధారంగా తీసుకుని వివరాలను సేకరించే విధానం గురించి కార్యకర్తలు,సంబంధిత సిబ్బందికి సమగ్రంగా అవగాహన కల్పించారు.అలాగే ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా,ప్రతి అర్హుడి వివరాలు ఖచ్చితంగా నమోదు అయ్యేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఎస్ఐఆర్ కార్యక్రమం ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమైందని,ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అవసరమైన వివరాలను సమర్పించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పాండు యాదవ్,రావుల భాస్కర్,శివరాజ్,బబ్లూ,శ్రీనివాస్ రెడ్డి,బీజేపీ నాయకులు,కార్యకర్తలు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వై.యస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

**బుద్వేల్, జూలై 8 (ప్రభాత ఉదయం) :**



దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు సోమ శ్రీనివాస్ గుప్తా, ఎం ప్రభాకర్ రెడ్డి లు

రైతులు, పేదలు, విద్యార్థులు, మహిళల సంక్షేమం కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అమలు చేసిన పలు సంక్షేమ పథకాలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోమ శ్రీనివాస్ గుప్తా మాదురి ప్రభాకర్ రెడ్డిలు కొనియాడారు. బుధవారం వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని శిరాంపల్లి చౌరస్తాలోని వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సోమ శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి లు మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించిన మహానేతగా ఆయన తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు.ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, జలయజ్ఞం వంటి పథకాల ద్వారా కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపిన నాయకుడిగా వైఎస్సార్ చిరస్థాయిగా నిలిచారన్నారు.అలాంటి నేత ఆశయాలను భావితరాలకు చేరవేయడం ప్రతి కార్యకర్త బాధ్యత అని సూచించారు. ఈ కార్యక్రమంలో దుర్గాప్రసాద్, బాలరాజు యాదవ్, నాగరాజు, కిషోర్, రాయుడు, విజయ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ బ్రాండ్ల పేర్లతో ప్యాక్ చేసిన

# నకిలీ సర్ఫ్ ప్యాకెట్ల స్వాధీనం

**బుద్వేల్, జూలై 8 (ప్రభాత ఉదయం) :**

ఇద్దరిపై కేసు నమోదు చేశారు. ఎస్సై రాజ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం..హిందూస్థాన్ యూనీలీవర్ కంపెనీ ఇచ్చిన ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు సర్ఫ్ ఎక్సెల్, వీల్ పేరుతో నకిలీ డిటర్జెంట్ పౌడర్ లను విక్రయిస్తున్న హాప్పీ హోమ్స్ లోని గోదాం పై పోలీసులు దాడి చేశారు.గోదాంలో 300 కిలోల సర్ఫ్ ఎక్సెల్ 250 కిలోల వీల్ డిటర్జెంట్ నకిలీ పౌడర్ లను స్వాధీనం చేసుకున్నారు. గోదాం నిర్వాహకులు షేక్ అస్లాం, షాంశుద్దీన్ లపై కేసు నమోదు చేసిన పోలీసులు స్టేషన్ కు తరలించారు.



## ఫేమస్ డిస్ట్రిబ్యూటర్స్ గోదాంపై హెచ్-ఫాస్ట్, ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు

**తనిఖీల్లో గడువు ముగిసిన పలు రకాల ఆహార ఉత్పత్తులు సీజ్**

**రాజేంద్రనగర్,,జులై08(ప్రభాత ఉదయం)**

అత్తాపూర్‌లోని ఫేమస్ డిస్ట్రిబ్యూటర్స్ గోదాంపై హెచ్-ఫాస్ట్, ఫుడ్ సేఫ్టీ అధికారులు సంయుక్తంగా దాడులు చేసారు. బుధవారం అత్తాపూర్ లోని ఫేమస్ డిస్ట్రిబ్యూటర్స్ గోదాం పై సేఫ్టీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో గడువు ముగిసిన (ఎక్స్‌పైరీ) పలు రకాల తినుబండారాలు, వంటనూనె ప్యాకెట్లు, మిల్క్ మిస్ట్ ఇతర ఆహార ఉత్పత్తులను అధికారులు గుర్తించారు.గడువు ముగిసిన ఉత్పత్తులను విక్రయానికి నిల్వ ఉంచారా? లేదా సరఫరా చేస్తున్నారా? అనే కోణంలో అధికారులు దర్యాప్తు చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకుని నమూనాలను పరీక్షల కోసం పంపినట్లు ఫుడ్ సేఫ్టీ అధికారి సౌమ్య రెడ్డి తెలిపారు.పూర్తి నివేదిక వచ్చిన అనంతరం సంబంధిత నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆహార ఉత్పత్తుల నాణ్యత విషయంలో రాజీ ఉండదని స్పష్టం చేశారు.



## తెలంగాణ ఉద్యమంలో పోరాడిన ఉద్యాన యూనివర్సిటీ విద్యార్థులను గుర్తించాలి

**ఉద్యాన విశ్వవిద్యాలయం విద్యార్థి సంఘం మాజీ అధ్యక్షుడు నాగులపల్లి సంగారెడ్డి**

**రాజేంద్రనగర్,జులై08(ప్రభాత ఉదయం)**

తెలంగాణ అమరవీరుల స్మారకంలో తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేదికలో శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం తరపున ఉద్యాన విశ్వవిద్యాలయం విద్యార్థి సంఘం మాజీ అధ్యక్షుడు నాగులపల్లి సంగారెడ్డి తన వాణిని వినిపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నీళ్ళు,నిధులు,నియామకాల విషయంతో మొదలైన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఉద్యాన విశ్వవిద్యాలయం విద్యార్థులు పాత్ర అమోఘం కాబట్టి ఉద్యాన విశ్వవిద్యాలయంలో పూర్వ విద్యార్థులు,ఉద్యమకారులను గుర్తించాలని కోరారు.అదే విధంగా ఉద్యాన పంటల సాగు రైతులకు ఎంతో లాభదాయకమైన పంటలు కావున హార్టికల్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆ కార్పొరేషన్ కు ఛైర్మన్ గా,సభ్యులుగా ఉద్యాన యూనివర్సిటీ పూర్వ విద్యార్థులు,ఉద్యమకారులను నియమించాలని కోరారు.అదే విధంగా క్షేత్ర స్థాయిలో వ్యవసాయ శాఖలో ఏఈఓ ఎలా ఉన్నారో అదే విధంగా ఉద్యాన శాఖలో ఉద్యాన విస్తరణ అధికారులను నియమించాలని కమిటీని కోరామన్నారు.ఉద్యాన కోర్సు ఇదే యూనివర్సిటీలో ఉండగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఉద్యాన కోర్సు ఎందుకు అని ప్రశ్నించారు.అగ్రి యూనివర్సిటీలో ఉద్యాన కోర్సు తొలగించాలని కమిటీని కోరారు.

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పదవికి రాజీనామా చేయాలి

**సదాల వెంకట్ రెడ్డి**

**బుద్వేల్, జూలై 8 (ప్రభాత ఉదయం) :**



బీఆర్ఎస్ కార్యకర్తలు నాయకుల కష్టంతో గెలిచిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ తన పదవి రాజీనామా చేసి తిరిగి పోటీ చేసి గెలవాలని రాజేంద్రనగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు ఇంచార్జ్ సదాల వెంకట్ రెడ్డి సవాల్ విసిరారు. బుధవారం శివరాంపల్లి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ మారిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తన పదవికి రాజీనామా చేసి, దమ్ముంటే ఉప ఎన్నికల్లో పోటీ చేసి తిరిగి గెలవాలని అన్నారు. నియోజకవర్గం అభివృద్ధి పేరుతో ఇప్పటికే రెండు పార్టీలు మారిన ఎమ్మెల్యే ప్రజల కోసం కాకుండా తన సొంత లాభం కోసమే కాంగ్రెస్‌లోకి వెళ్లారని ఆరోపించారు. ఎమ్మెల్యే కాంగ్రెస్ ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటూ తాను ఇప్పటికీ బీఆర్ఎస్ లోనే ఉన్నానంటూ చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. అధికారంలో ఏ పార్టీ ఉంటే అదే పార్టీలోకి మారడం ప్రకాష్‌గౌడ్‌కు పరిపాటిగా మారిందన్నారు.కాంగ్రెస్ కార్యక్రమాల్లో పాల్గొంటున్న ఎమ్మెల్యేపై శాసనసభాపతి చర్యలు తీసుకోవాలన్నారు.ఎమ్మెల్యే మోసం చేసినా, కార్యకర్తలు మాత్రం గులాబీ జెండాను వదల్లేదని పేర్కొన్నారు.

## పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలి

**ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్లకు, కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి : కాలే రాజు**

**బుద్వేల్, జూలై 8 (ప్రభాత ఉదయం) :**




నిరసనలో పాల్గొన్న కార్మిక నాయకులు

అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు తగ్గుతున్న కేంద్ర ప్రభుత్వం దేశంలో ఇంధన ధరలను పెంచి వాహనరంగం, సామాన్య ప్రజలపై అదనపు భారం మోపుతుందని సిఐటియు రంగారెడ్డి జిల్లా కోశాధికారి కాలే రాజు అన్నారు. ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్ ఫెడరేషన్ ఆల్ ఇండియా కమిటీ పిలుపులో మేరకు బుధవారం సులేమాన్ నగర్ క్రాస్ రోడ్ వద్ద ప్లే కార్డ్స్ ల తో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కాళే రాజు మాట్లాడుతూ..కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చేందుకు బిజెపి ప్రభుత్వం ప్రజల జేబులు ఖాళీ చేస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వము మొన్నటికి మొన్న ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత పెట్రోల్ పై 3 రూపాయలు, డీజిల్ పై 3 రూపాలు పెంచిందని, ఈరోజు పెట్రోల్ పై 80 పైసలు , డీజిల్ పై 80 పైసలు మళ్లీ నాలుగు రోజుల వ్యవధిలోనే పెంచిందని ఆరోపించారు పెట్రోల్ , డీజిల్ ధరలు పెంచడం మూలంగా రవాణా రంగం ఆటో, ట్రాలీ , క్యాబ్ , డ్రైవర్ల పరిస్థితి దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన ఫ్రీ బస్సు వల్ల వందమంది ఆటోడ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారనని ఆందోళన వ్యక్తం చేశారు. పెట్రోల్, డీజిల్, రేట్లను జిఎస్టి పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. పెంచిన ధరలు వెంటనే తగ్గించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాహమ్మద్ ఆరిఫ్, జాంగిర్, సుల్తాన్, జంగయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఐఆర్ పూర్తిచేసిన పత్రం స్వీకరిస్తున్న బిఎల్ఓ రాజు, బిజెపి మహిళా మోర్చా నాయకురాలు వనితారెడ్డి

## ఎస్ఐఆర్‌తో స్పష్టమైన ఓటర్ల లెక్క: వనితారెడ్డి

**రాజేంద్రనగర్, జూలై 8(ప్రభాత ఉదయం)**

ఎస్ ఐ ఆర్ పత్రం పూర్తి చేయటంతో ఓటర్ల లెక్క స్పష్టంగా తేలుతుందని బిజెపి మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా నాయకురాలు మేకల వనితారెడ్డి అన్నారు. బుధవారం అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని చైతన్య విల్లాస్ కాలనీలో ఇంటింటికి తిరుగుతూ ఎస్ ఐ ఆర్ దరఖాస్తులను బిఎల్ఓ రాజుతో కలిసి ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వనితారెడ్డి మాట్లాడుతూ... ఎస్ ఐ ఆర్ పై ప్రజల్లో ఉన్న అపోహను నివృత్తి చేస్తూ దరఖాస్తులను పూర్తి చేస్తున్నామన్నారు.

## రాజేంద్రనగర్ గడ్డపై ఎగిరేది గులాబీ జెండానే:

**రాజేంద్రనగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు ఇంచార్జ్ సదాల వెంకట్ రెడ్డి**

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పార్టీలు మారినా... అభివృద్ధి శూన్యమే**

**రాజేంద్రనగర్,జూలై08(ప్రభాత ఉదయం)**



వచ్చే ఎన్నికల్లో రాజేంద్రనగర్ గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని రాజేంద్రనగర్ డివిజన్ బి.ఆర్.ఎస్ సభ్యత్వ నమోదు ఇంచార్జ్ సదాల వెంకట్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.బుధవారం శివరాంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పార్టీలు అభివృద్ధి కోసం మారుతున్నానని చెప్తున్నా.. అభివృద్ధి మాత్రం శూన్యమైన అని ఆయన అరపించారు.పార్టీ మారిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తన పదవికి రాజీనామా చేసి,దమ్ముంటే ఉపఎన్నికల్లో పోటీ చేసి తిరిగి గెలవాలని అన్నారు.నియోజకవర్గం అభివృద్ధి పేరుతో ఇప్పటికే రెండు పార్టీలు మారిన ఎమ్మెల్యే ప్రజల కోసం కాకుండా తన సొంత లాభం కోసమే కాంగ్రెస్‌లోకి వెళ్లారని ఆరోపించారు.ఎమ్మెల్యే కాంగ్రెస్ ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటూ తాను ఇప్పటికీ బిఆర్ఎస్ లోనే ఉన్నానంటూ చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.అధికారంలో ఏ పార్టీ ఉంటే అదే పార్టీలోకి మారడం ప్రకాష్‌గౌడ్‌కు పరిపాటిగా మారిందన్నారు.కాంగ్రెస్ కార్యక్రమాల్లో పాల్గొంటున్న ఎమ్మెల్యేపై శాసనసభాపతి చర్యలు తీసుకోవాలన్నారు.ఎమ్మెల్యే మోసం చేసినా, కార్యకర్తలు మాత్రం గులాబీ జెండాను వదల్లేదని పేర్కొన్నారు.నియోజకవర్గం అభివృద్ధి కోసమే తాను పార్టీ మారుతున్నానంటూ చెప్పుకున్న ఎమ్మెల్యే ఇప్పటి వరకు ఏ రకమైన అభివృద్ధి చేశారో,ప్రజలకు వివరించాలన్నారు.మీరు ఏ పార్టీలో ఉన్నారో ప్రజలకు బహిరంగంగా చెప్పాలని అన్నారు. నమ్మకంతో గెలిపించిన ప్రజలముందు రాజకీయ జిమ్మిక్కులు సాగిస్తే తిరస్కారం తప్పదని అన్నారు.ఎమ్మెల్యే పార్టీ మారినా..కార్యకర్తలు మాత్రం బీఆర్ఎస్లోనే ఉన్నారన్నారు.వాళ్లే పార్టీకి వెన్నెముకలా ఉన్నారని చెప్పారు.నియోజకవర్గం.. పార్టీకి నెంబర్ వన్ కోటగా ఉన్నదని,స్వార్థ ప్రయోజనాల కోసం స్థానిక ఎమ్మెల్యే పార్టీని వీడినా బంగారంలాంటి కొత్త నాయకులు వందల సంఖ్యలో చేరుతున్నారని తెలిపారు.





## నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధికి అన్ని విధాలా కృషి

**అల్కాపూర్ టౌన్ షిప్ శ్రీ రామదేవాలయ మూడవ వార్షికోత్సవంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్,జులై08(ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తానని నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ అన్నారు.మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని అల్కాపూర్ టౌన్‌షిప్‌లో కొలువై ఉన్న శ్రీరామ దేవాలయం మూడవ వార్షికోత్సవ (బ్రహ్మోత్సవాలు) వేడుకలను బుధవారం అత్యంత భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ పవిత్రమైన భక్తి కార్యక్రమంలో రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని,ఆలయ అర్చకుల వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు,అర్చకులు ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలు అందించి,శాలువాతో సత్కరించి ఆశీర్వచనాలు అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..దేవాలయాలు మన సనాతన ధర్మానికి,ప్రశాంతతకు నిలయాలని వ్యాఖ్యానించారు.శ్రీరామచంద్రుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని,నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.అలాగే,ఆలయ మూడవ వార్షికోత్సవాన్ని ఇంత ఘనంగా,ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులను,కాలనీవాసులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,ఆలయ ధర్మకర్తలు,కమిటీ సభ్యులు,భక్తులు,అల్కాపూర్ టౌన్‌షిప్ కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.





## ఎర్రబోడలో ఘనంగా నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయ పునః ప్రతిష్టాపన కార్యక్రమం

**పూజల్లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకురాలు ఉమామహేశ్వరి**

**రాజేంద్రనగర్,జులై08(ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని ఎర్రబోడలో నల్ల పోచమ్మ ఆలయంలో ఆలయ పునః ప్రతిష్టాపన వేడుకల్లో పాల్గొనడం తనకెంతో ఆనందంగా ఉందని ఉమామహేశ్వరి అన్నారు.ఆ అమ్మవారి ఆశీస్సులో ప్రజలందరిపై ఉండాలని,అందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు.వేడుకల రెండోరోజు భక్తిశ్రద్ధలతో పూజలు జరిగాయి.శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయం పునః ప్రతిష్టాపన కార్యక్రమానికి నాయకులు,భక్తులు అందరూ విచ్చేసి దిగ్విజయం చేశారు.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

# ఆంధ్ర--తెలంగాణ రాధా--రంగా మిత్రమండలి ధర్మ సేవా సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా నారాయణ జయప్రకాశ్ నియామకం

**కూకట్ పల్లి, జూలై 8 (ప్రభాత ఉదయం)**





ఆంధ్ర--తెలంగాణ రాధా--రంగా మిత్రమండలి ధర్మ సేవా సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా తనను నియమించిన సంస్థ వ్యవస్థాపకులు పన్నాస పూర్ణచంద్రరావు (కాళ్లపాలెం బుజ్జి)కు నారాయణ జయప్రకాశ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ రంగా అభిమానుల సేవలో అంకితభావంతో పనిచేస్తానని, సంస్థ అభివృద్ధికి తన వంతు కృషిని నిరంతరం కొనసాగిస్తానని పేర్కొన్నారు. అనంతరం ఆయన ఆర్కెపూడి గాంధీని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదాలు పొందారు. ప్రజలకు, రంగా అభిమానులకు మరింత సేవ చేయాలని ఆర్కెపూడి గాంధీ సూచిస్తూ ఆశీర్వదించారు. అలాగే భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు వడ్డేపల్లి రాజేశ్వర్ రావును కలిసి ఆయన ఆశీర్వాదాలు కూడా పొందారు. అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు, అభిమానులకు ఎల్లప్పుడూ సేవ చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి నగర్ కోశాధికారి రొక్కం శంకర్, తెలంగాణ మహిళా అధ్యక్షురాలు ద్రాక్ష వేణి, తెలంగాణ కార్యదర్శి దామెర్ల రామచంద్ర, శేరిలింగంపల్లి అధ్యక్షుడు సురేష్, నాగరాజన్, జిల్లెల దేవరాజులు, పార్థసారథి, రంగా అభిమానులు అల్లూరి రామ్ రాజ్, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు నర్సింగ్ రావు, సాయి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నారాయణ జయప్రకాశ్ సంస్థ అభివృద్ధికి, ప్రజా సేవకు పూర్తిస్థాయిలో కృషి చేస్తానని మరోసారి పునరుద్ఘాటించారు.



ఎఫ్సీఐ లేఔట్ బాధితులతో మాట్లాడుతున్న హైడ్రాక్ కమిషనర్ రంగనాథ్, సిఎంసి కమిషనర్ సృజన తో పాటు ప్లాటు యాజమానులు..

## కోర్టు ఆర్డర్లు బేకాతర్.. కబ్జాల సంధ్య 'శ్రీధర్ రావు' దౌర్జన్యం!

### గచ్చిబౌలి ఎఫ్‌సీఐ లేఅవుట్‌లో హైడ్రా, సీఎంసీ కమిషనర్ల సంయుక్త తనిఖీలు!

### రెండు దశాబ్దాల కబ్జా పర్వం.. 'సంధ్య' అక్రమ నిర్మాణాలపై రంగనాథ్ నజర్!

*గచ్చిబౌలి ప్రైమ్ ఏరియాలో గజం కోట్ల రూపాయలు పలుకుతుండటంతో కబ్జాదారులు రెచ్చిపోతున్నారు. నిబంధనలను తుంగలో తొక్కి, కోర్టుల స్టేటస్ కో ఆర్డర్లను సైతం బేకాతర్ చేస్తూ ఎఫ్‌సీఐ లేఅవుట్‌ను కబ్జా చేసిన సంధ్య శ్రీధర్ రావుపై హైడ్రా, సీఎంసీ ఉమ్మడిగా కొరడా ఝుళిపించనున్నాయి. బాధితుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన కమిషనర్లు రంగనాథ్, సృజన అక్రమ నిర్మాణాలను స్వయంగా పరిశీలించారు. చట్టాన్ని ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా వదిలేదే లేదని, రోడ్లు, పార్కు స్థలాలను కాపాడి తీరుతామని హెచ్చరించారు*

**శేరిలింగంపల్లి : జూలై 8, (ప్రభాత ఉదయం)**

గచ్చిబౌలిలోని సంధ్య కన్వెన్షన్ పక్కన ఉన్న ప్రతిష్ఠాత్మక ఎఫ్‌సీఐ లే అవుట్‌లో గత రెండు దశాబ్దాలుగా నలుగుతున్న భూవివాదంపై హైడ్రా ఫోకస్ పెట్టింది. 1981లో ఏర్పాటైన ఈ లేఅవుట్‌లో దాదాపు 160 మంది ప్లాట్ యజమానులు ఉన్నారు. అయితే స్థానిక కబ్జాదారు సంధ్యా శ్రీధర్ రావు ఈ లేఅవుట్‌ను పూర్తిగా డిస్టర్బ్ చేసి ఇక్కడి 40 అడుగులు, 25 అడుగుల రోడ్లతో పాటు, పార్క్ స్థలాలు, అమాయక ప్రజల ప్లాట్లను అక్రమంగా కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టారు. గతంలో ప్లాట్ ఓనర్లు హైడ్రాను ఆశ్రయించడంతో ఏడాది క్రితమే అధికారులు ఇక్కడి అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. ఈ వ్యవహారంపై హైకోర్టులో 'స్టేటస్ కో' ఆర్డర్ ఉన్నప్పటికీ శ్రీధర్ రావు చట్టాలంటే గౌరవం లేకుండా, కోర్టు ఆదేశాలను లెక్కచేయకుండా మళ్లీ అక్రమంగా నిర్మాణ పనులు ప్రారంభించారు. ఎన్నిసార్లు కూల్చినా వినకుండా దౌర్జన్యంగా అక్రమ కట్టడాలు చేపడుతుండటంతో బాధితులు మరోసారి హైడ్రా, సీఎంసీ అధికారులను ఆశ్రయించారు.

**రంగంలోకి హైడ్రా కమిషనర్ రంగనాథ్, సీఎంసీ కమిషనర్ సృజన**

బాధితుల ఫిర్యాదుపై తక్షణమే స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్, సీఎంసీ కమిషనర్ సృజన బుధవారం రెవిన్యూ, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి ఎఫ్‌సీఐ లేఅవుట్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్రమంగా వెలిసిన కట్టడాలను, కబ్జాకు గురైన రోడ్లను, ఓపెన్ స్పేస్‌లను అధికారులు నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ సంధ్యా శ్రీధర్ రావు కోర్టు ఆర్డర్లను బేకాతర్ చేస్తూ, లేఅవుట్‌ను డిస్టర్బ్ చేస్తూ దౌర్జన్యంగా కట్టడాలు నిర్మిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టాన్ని గౌరవించకుండా సాగుతున్న ఈ అక్రమ నిర్మాణాలపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం ఎఫ్‌సీఐ లేఅవుట్‌లోని రోడ్లు, ఓపెన్ స్పేస్, పార్కు స్థలాలను హైడ్రా పూర్తిగా కాపాడుతుందని, బాధితులకు న్యాయం చేకూరుస్తుందని భరోసా ఇచ్చారు. ఈ పర్యటనలో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు, రెవిన్యూ సిబ్బంది మరియు లేఅవుట్ బాధితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమన్వయం చేస్తూ ప్రజల హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించిన వైయస్ఆర్

### డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి దూరదృష్టికి, ప్రజా సంక్షేమ పాలనకు చిరస్మరణీయ చిహ్నాలు

### పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**కూకట్ పల్లి, జూలై 8 (ప్రభాత ఉదయం)**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్ష్యులు రాజేష్ గౌడ్, మాజీ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్ ఆధ్వర్యంలో వైయస్ఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా హాజరై వైయస్ఆర్ విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక నేతలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ పేదవాడి ఇంట్లో ఆరోగ్యానికి భరోసా ఇచ్చిన "ఆరోగ్యశ్రీ" ప్రాణాపాయంలో ఉన్నవారికి ఆశాకిరణమైన "108 అంబులెన్స్" ఆకలితో అలమటించే కుటుంబాలకు అండగా నిలిచిన "రూ.2 బియ్యం" ఇవన్నీ ఒక నాయకుడి పాలన కాదు, ఒక తండ్రి ప్రేమకు నిదర్శనం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, నిజమైన 'ఇందిరమ్మ రాజ్యాన్ని' పేదవాడి గడప వరకు చేర్చిన ఆయన పాలన మాకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకం అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పేదలు, రైతులు, విద్యార్థులు, మహిళల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన మహానేతగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నంతకాలం ప్రజల కోసం జీవించారు, అధికారాన్ని విడిచినా ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోయారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు నేటికీ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలిచి సేవ చేయాలనే ఆయన ఆశయాలను ప్రతి ప్రజాప్రతినిధి ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, గొట్టిముక్కుల దేశాల్, ఎండీ మొయిజ్, సాధు ప్రతాప్ రెడ్డి, డివిజన్ ల అధ్యక్షులు కలికోట శంకర్, దెండి అరవింద్ రెడ్డి, స్వరూప గౌడ్, గూడెపు నాగరాజు, డివిజన్ మహిళా అధ్యక్ష్యురాలు మారుతీ, జహంగీర్, బండి సుధా, పవన్, జిబిన్, ఆదిత్య, అంజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ధరూర్ మండల కేంద్రంలో ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు...!!

**గద్వాల జిల్లా ప్రతినిధి(ధరూర్), జూలై 8(ప్రభాత ఉదయం)**




ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను బుధవారం ధరూర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కొండాపురం గ్రామ వైఎస్ఆర్ జగనన్న యూత్ ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కొండాపురం గ్రామ యువ నాయకులు మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమం కోసం వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. రైతు సంక్షేమం, పేదల అభ్యున్నతి, విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొండాపురం గ్రామ వైఎస్ఆర్ జగనన్న యూత్ ఎలీషా, అశోక్, ధరూర్ అనిల్ ,రమేష్ వైయస్సార్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# దేవుడు మనకు తోడుగా ఉంటే అన్ని విజయాలే

### 7 రోజుల ప్రార్థన కూడికల ముగింపు సమావేశంలో రెవరెండ్ కె సుందర్ పాల్

**గుంటూరు, జూలై 8 (ప్రభాత ఉదయం) :**



పాస్టర్ లూథర్ బాబు కుటుంబ సభ్యులు




బైబిల్ సందేశాలను అందచేస్తున్న రెవరెండ్ కె సుందర్ పాల్

దేవుడు మనకు తోడుగా ఉంటే ఎలాంటి పోరాటాలనైనా సులభంగా జయించ వచ్చని హైదరాబాద్ లోని అత్తాపూర్ రాక్ చర్చ్ పాస్టర్ రెవరెండ్ కె సుందర్ పాల్ అన్నారు. గుంటూరు పత్తిపాడు లోని కనెక్షన్ మినిస్ట్రీస్ ఇండియా చర్చ్ పాస్టర్ నెలటూరి లూథర్ బాబు ఆధ్వర్యంలో ఈ నెల 2వ తేదీ నుంచి బుధవారం వరకు జరిగిన ప్రార్థన కూడికల ముగింపు సమావేశంలో పాల్గొన్న రెవరెండ్ కె సుందర్ పాల్ బైబిల్ సందేశాలను అందచేశారు. యెహోషాపాతు ఏలుబడిలో మూడు రాజ్యాలు ఆయన రాజ్యం పై దండెత్తి రాగా ఆయన దేవునితో మనవి చేసి, ఆ దేశ ప్రజలను ఉపవాసం ఉండి ప్రార్థన చేయమని చెప్పి విజయానికి బాటలు వేశాడన్నారు. నేడు క్రైస్తవులుగా, విశ్వాసులుగా, సేవకులుగా, పరిచారకులుగా ఉంటున్న మనం మనకు సంభవించే ఇబ్బందులను, సమస్యలను జయించడానికి దేవుని ఆశ్రయించాలన్నారు. దేవుడు మనకు తోడుగా ఉంటే ఎలాంటి సమస్యలైన దూరమవుతాయన్నారు. సాతాను క్రియల నుండి తప్పించుకోవాలంటే యేసయ్య మనలో నిలచి ఉండాలన్నారు. యేసయ్య మన జీవితంలో ఉంటే అన్ని విజయాలే అని సూచించారు. పత్తిపాడు కనెక్షన్ మినిస్ట్రీస్ ఇండియా చర్చ్ పాస్టర్ నెలటూరి లూథర్ బాబు మాట్లాడుతూ, పత్తిపాడు లో ఉన్న సంఘం అభివృద్ధి కోసం, విశ్వాసుల సంక్షేమం కోసం, గ్రామ అభివృద్ధి కోసం 7 రోజుల పాటు ప్రార్థనలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రార్థనల వల్ల పరిస్థితులు మారిపోతాయని అన్నారు. హైదరాబాద్ రాజేంద్రనగర్ కు చెందిన బ్రదర్ ఎ డానియల్ భీమయ్య మాట్లాడుతూ, మన కోసమే కాకుండ ఇతరుల కోసం పనిచేసే వారిగా, ప్రార్థించే వారిగా ఉండాలన్నారు. దేవుని సేవ చేసే సేవకుల కుటుంబాలను దేవుడు దీవిస్తాడని తెలిపారు. సమావేశంలో హైదరాబాద్ కు చెందిన కే ప్రేమ్ కుమార్, బ్యూలా పాస్టరమ్మ, జాన్, సోఫియా లతో పాటు పలువురు పాస్టర్లు, విశ్వాసులు పాల్గొన్నారు.





## ముగిసిన ఇంటి స్థలం పట్టా సర్టిఫికెట్ల అసలు ప్రతుల పరిశీలన

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 8(ప్రభాత ఉదయం)**

గద్వాల మండలం గద్వాల గ్రామ శివారు సర్వే నంబర్లు 968, 969, 979, 980, 983, 984 , 985లలో ప్రభుత్వంచే 80 చదరపు గజాల ఇంటి స్థల పట్టాలు పొందిన లబ్ధిదారుల అసలు పట్టా సర్టిఫికెట్ల ధృవీకరణ ప్రక్రియ గురువారం గద్వాల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ హరికృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా కోర్టును ఆశ్రయించిన లబ్ధిదారులు అసలు పట్టాలను చూపించి జిరాక్స్ కాపీలను అధికారులకు సమర్పించారు. 2013వ సంవత్సరంలో గద్వాల గ్రామ శివారు సర్వే నంబర్లు 968, 969, 979, 980, 983, 984 మరియు 985లలో ప్రభుత్వం నిరుపేదలకు 80 చదరపు గజాల ఇంటి స్థల పట్టాలు అందజేసింది. తెలంగాణ ప్రభుత్వ అవసరాల నిమిత్తం ఈ పట్టా స్థలాల్లో ప్రస్తుతం రెండు పడక గదుల ఇండ్లు, నర్సింగ్ కళాశాల, ఇతర ప్రభుత్వ భవనాలను నిర్మించడంతో పట్టాలు పొందిన 560 మంది లబ్ధిదారులు తమకు రెండు పడక గదుల ఇండ్లను కేటాయించాలని హైకోర్టును ఆశ్రయించారను. న్యాయస్థానం తీర్పును అనుసరించి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశాల మేరకు సంబంధిత లబ్ధిదారుల పట్టాల పరిశీలనకు, ఇతర ప్రక్రియను పూర్తి చేసేందుకు ప్రతి లబ్ధిదారునికి పోస్ట్ ద్వారా వ్యక్తిగత నోటీసులు జారీ చేశారు. నోటీసు అందుకున్న లబ్ధిదారులు తమకు జారీ చేసిన అసలు ఇంటి స్థల పట్టా సర్టిఫికేట్ తో పాటు సంబంధిత ఇతర పత్రాలను గద్వాల తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించారు.



### నిరుపేద కుటుంబాల సంక్షేమం కోసం

## డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు మరువలేనివి

### డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ఆశయాలే కాంగ్రెస్ పార్టీకి మార్గదర్శకం

### టిపిసిసి వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

**కూకట్ పల్లి, జూలై 8 (ప్రభాత ఉదయం)**

దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలోని గాయత్రి నగర్ మస్తాన్ రెడ్డి ఆధ్వర్యంలో, అల్లాపూర్ వాజిద్ పాషా ఆధ్వర్యంలో, కెపిహెచ్‌బి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో, ప్రశాంత్ నగర్ నాగార్జున, రమణ ఆధ్వర్యంలో, ఆంజనేయ నగర్ లో శంకర్ ఆధ్వర్యంలో ఆంప్రాంతాల్లో నిర్వహించిన జయంతి కార్యక్రమాలకు టిపిసిసి వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై డా వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగించి కోట్లాది ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. రైతులు, పేదలు, మహిళలు, విద్యార్థులు, వృద్ధులు, నిరుపేద కుటుంబాల సంక్షేమం కోసం ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ సేవలు, జలయజ్ఞం, ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇందిరమ్మ గృహాలు వంటి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు చేపట్టిన చారిత్రాత్మక పాదయాత్ర ద్వారా డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి నిజమైన ప్రజానాయకుడిగా నిలిచారని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యత కాంగ్రెస్ పార్టీపై ఉందని అన్నారు. రాష్ట్రంలో ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని, మహానేత చూపిన బాటలోనే ప్రజాసేవ కొనసాగిస్తామని బండి రమేష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి కి ఘన నివాళులు అర్పించారు.

## తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి

### వైఎస్సార్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి

**కూకట్ పల్లి, జూలై 8 (ప్రభాత)**



ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు కూకట్‌పల్లి నియోజకవర్గంలోని వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్, రహదారి సంఖ్య--11, బీ బ్లాక్‌లో వైఎస్సార్ వీరాభిమాని తెట్టెభావి ఆనంద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వెంకటేశ్వర నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి జన్మదిన కేక్‌ను కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి రైతులు, పేదలు, విద్యార్థులు, మహిళలు, సామాన్య ప్రజల సంక్షేమం కోసం ఎన్నో ప్రజాహిత కార్యక్రమాలను అమలు చేశారని కొనియాడారు. ఆయన ప్రజాసేవ, సంక్షేమ పాలన ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. ఈ జయంతి వేడుకల్లో ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, ఆపాల వెంకట్ రెడ్డి, ఎడ్ల సంపత్ రెడ్డి, ఎడ్ల శ్యామ్ సుందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, రాజు, చందు, డివిజన్‌కు చెందిన ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గుడిసెల్లో నివసిస్తున్న ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది

## అర్హులైన ప్రతి నిరుపేదకవిడతల వారీగా ఇందిరమ్మ ఇల్లు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం : రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి





**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 8(ప్రభాత ఉదయం)**

పేదవాడికి అండగా ఉంటారని, పేదల అభ్యున్నతికి అంకిత భావంతో పాటు పడతారని రాష్ట్ర ప్రజలు నమ్మి ఈ ప్రభుత్వాన్ని బలపరిచిందని, ప్రజల నమ్మకాన్ని తల తాకట్టు పెట్టీ అయిన ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజా ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తోందని, తద్వారా పేదల జీవితాల్లో శాశ్వత మార్పు తీసుకురావడమే లక్ష్యంగా సంక్షేమ కార్యక్రమాలను పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు.బుధవారం వనపర్తి జిల్లాలో పర్యటించి సహచర మంత్రులు రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను గుడిసెల్లో నివసించే పేద కుటుంబాలకు ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తోందని, పేదల జీవితాల్లో శాశ్వత మార్పు తీసుకురావడమే లక్ష్యంగా సంక్షేమ కార్యక్రమాలను పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.గుడిసెల్లో నివసిస్తున్న పేద కుటుంబాలకు శాశ్వత గృహం కల్పించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి విడతల వారీగా ఇళ్లను మంజూరు చేస్తూ, రాష్ట్రంలో గృహరహితులు లేని తెలంగాణగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడతలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని, రెండో విడతలో మూడు లక్షల 50 వేల ఇండ్లు మొత్తంగా 8 లక్షల ఇండ్లు పేదలకు కట్టిస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియలో పేదలు ఒక్క రూపాయి లంచం ఇవ్వకుండా అత్యంత పారదర్శకంగా వారి ఖాతాలోనే డబ్బులు పడే విధంగా అమలు చేస్తున్నామని ఇది ఎంతో గొప్ప విషయమని తెలిపారు. హైదరాబాద్ నుంచి బటన్ నొక్కితే నేరుగా డబ్బులు లబ్ధిదారుల ఖాతాల్లో పడుతున్నాయని తెలిపారు. ఇంతకు ముందు ఇళ్ల నిర్మాణం చేపట్టి ప్రస్తుతం అసంపూర్తిగా ఉన్న ఇండ్లకు సైతం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతిపక్షాలు మతి భ్రమించి మాట్లాడుతున్నాయని, గత ప్రభుత్వం 8.21 లక్షల కోట్ల అప్పు భారం మోపినప్పటికీని గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే రాష్ట్రాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే రైతును రాజు చేయాలనే సంకల్పంతో రైతులందరికీ 2 లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేశామని తెలిపారు. పెట్టుబడి సాయం కింద రైతులకు ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున 9,300 కోట్లు రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసినట్లు చెప్పారు. రైతులు పండించిన సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ కూడా అందిస్తున్నట్లు తెలియజేశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో డ్వాక్రా మహిళా సంఘాలకు రూ.63 వేల కోట్లు వడ్డీ లేని రుణాలను పంపిణీ చేసినట్లు తెలియజేశారు. ఇక ఉద్యోగాల విషయానికొస్తే ఇప్పటికే 72,000 ఉద్యోగాలను భర్తీ చేశామని త్వరలోనే మరో 22 వేల ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు తెలిపారు.వనపర్తి నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులు మేఘారెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. పేద ప్రజలకు కుటుంబ సభ్యుడిగా ఉండి అన్ని కార్యక్రమాల్లో పాల్గొంటూ ఎమ్మెల్యే ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు. మేఘా రెడ్డి నాయకత్వంలో వనపర్తి నియోజకవర్గానికి కేవలం ఇందిరమ్మ ఇండ్లకే రూ.275 కోట్లు వెచ్చించడం జరుగుతుందని తెలిపారు. వనపర్తికి రెండో విడతలో భాగంగా 2000 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. స్థానిక శాసనసభ్యులు కోరిన విధంగా వనపర్తి నియోజకవర్గంలో సబ్ రిజిస్టర్ భవనాన్ని మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అదేవిధంగా వనపర్తి నియోజకవర్గ కేంద్రంలో జర్నలిస్టుల కోరిక మేరకు ప్రెస్ క్లబ్ భవనం సైతం మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుక, మట్టి విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, వీటి విషయంలో పేదలను ఇబ్బంది పెట్టకుండా ఉచితంగా ఇవ్వాలని ఆదేశించారు. రెండో విడతలో ఎంపికైన లబ్ధిదారులు వెంటనే గృహ నిర్మాణ పనులను ప్రారంభించాలని సూచించారు. ఇళ్ల నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, అధికారులు నిరంతరం పర్యవేక్షించి లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందించాలని ఆదేశించారు.సాదా బైనామా దరఖాస్తుల విషయంలో ప్రతి అప్లికేషన్ వెరిఫై చేసి పరిష్కరించే దిశగా రెవెన్యూ అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు. సాదా బైనామ ఉండి పొజిషన్ లో ఉన్న రైతులకు రెగ్యులరైజ్ చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజాప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటికే ఉన్న పథకాలను ఏమాత్రం తీసివేయకుండా వాటికి అదనంగా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు అత్యంత పారదర్శకంగా కొనసాగుతున్నాయని ప్రశంసించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు వేగంగా తమ ఇండ్లను నిర్మించుకోవాలని మంత్రి సూచించారు. అయితే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియలు లబ్ధిదారులు తమకు నిర్దేశించిన పరిమితుల్లోనే ఇల్లు కట్టుకోవాలని, అప్పులు చేసి ఇండ్లు కట్టవద్దని సూచించారు. వనపర్తి నియోజకవర్గంతో పాటుగానే కొల్లాపూర్ నియోజక వర్గానికి అదనంగా 2 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని పొంగులేటిని కోరారు.ప్రభుత్వంపై కొందరు సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నారని, ప్రజలు అలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించి వాస్తవాలను తెలుసుకోవాలని కోరారు. గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో పేదలకు ఇల్లు కట్టిస్తామని చెప్పి మోసం చేసిందని విమర్శించారు. అంతేకాకుండా రూ. 8.21 లక్షల కోట్ల అప్పుల భారం మోపిందని మంత్రి విమర్శించారు. అప్పుల భారం ఎంత ఉన్నప్పటికీ ప్రస్తుత ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, వేల కోట్ల రూపాయలు వెచ్చించి రైతు రుణమాఫీ చేసిందని పేర్కొన్నారు.రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తోందన్నారు. రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో పేదలకు ఇందిరమ్మ ఇళ్లను అందించడం, వారి కలల్ని సాకారం చేయడం ఆనందంగా ఉందన్నారు. ఆర్థిక పరిస్థితి బాలేనప్పటికి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నామన్నారు. సుమారు రూ.60 వేల కోట్ల రూపాయలతో మిగులు బడ్జెట్ తో ఏర్పడిన రాష్ట్రాన్ని గత పాలకులు అప్పుల పాలు చేసారని విమర్శించారు. అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని తెలిపారు. గుడిసెల్లో నివసించే కుటుంబాలందరికీ శాశ్వత గృహం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు.ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతలో వనపర్తి నియోజకవర్గంకు 2 వేల ఇండ్లు మంజూరు చేయడం ఆనందకరమని తెలిపారు. అందులో భాగంగా ఈ రోజు గుడిసెల్లో నివసించే అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని సమానంగా ముందుకు తీసుకెళ్తోందన్నారు. గతేడాది వనపర్తి కి సీఎం వచ్చినప్పుడు వనపర్తి నియోజకవర్గలో రూ.1,000 కోట్లకు పైగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారని, ఇప్పటి వరకు రెండున్నర ఏళ్ళలో దాదాపు 2200 కోట్ల అభివృద్ధి పనులు మంజూరు చేసుకోవడం జరిగిందని తెలిపారు.ప్రస్తుతం మంజూరు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లకు అదనంగా మరో 2000 ఇళ్లు మంజూరు చేయాలని, అదేవిధంగా జిల్లాలోని 32 ఎస్టీ హ్యాబిటేషన్లకు ప్రతి హ్యాబిటేషన్ కు 20 ఇళ్ల చొప్పున మరో 640 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. వనపర్తి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయా భవనం నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. పెబ్బేరు రెవెన్యూ డివిజనల్ కార్యాలయం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. పెండింగ్ లో ఉన్న వనపర్తి బైపాస్ రహదారి నిర్మాణం పూర్తికి చర్యలు తీసుకోవాలన్నారు. జర్నలిస్టుల విజ్ఞప్తి మేరకు వనపర్తి లో ప్రెస్ క్లబ్ మంజూరు చేయాలని కోరారు. మర్రికుంటలో భూములు కోల్పోయిన రైతులకు ఎన్ ఓ సీ ఇప్పించే ఏర్పాట్లు చేయాలన్నారు.వనపర్తి లో క్రీడల అభివృద్ధికి స్పోర్ట్స్ స్కూల్, హాకీ టర్ఫ్ ఏర్పాటు దిశగా చర్యలు చేపట్టిన క్రీడల మంత్రికి, స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డి కు ధన్యవాదములు తెలిపారు. టూరిజం శాఖ తరపున రూ. 12 కోట్లు, సంస్కృతిక శాఖ తరపున రూ. 1 కోటి వనపర్తి అభివృద్ధి కి కేటాయించినదుకు మంత్రి జూపల్లికి ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటోందన్నారు. గుడిసెల్లో నివసిస్తున్న పేదలకు శాశ్వత నివాసం కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.వనపర్తి నియోజకవర్గ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని చెప్పారు. వనపర్తి నియోజకవర్గానికి మరో రెండు వేల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని మంత్రికి కోరారు.అనంతరం మంత్రులు అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్య నాయక్, జిల్లా ఎస్పీ సునీత రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్, వనపర్తి మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, ఇతర ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీఎస్ వద్ద కర్ణాటక, ఏపీల అక్రమ ప్రాజెక్టులను వెంటనే ఆపాలి: బీఆర్ఎస్ మాజీ మంత్రులు

## రాజోలి బండ డైవర్షన్ స్కీమ్ (ఆర్డీఎస్)ను పరిశీలించిన బీఆర్ఎస్ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందం





**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 8(ప్రభాత ఉదయం)**

రాజోలి బండ డైవర్షన్ స్కీమ్ (ఆర్డీఎస్) పరిధిలో తెలంగాణకు చెందాల్సిన తుంగభద్ర నదీ జలాలను కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు అక్రమ ప్రాజెక్టుల ద్వారా దోపిడీ చేస్తున్నాయని, వాటిని వెంటనే నిలిపివేయాలని బీఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్ మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు, నాయకులు డిమాండ్ చేశారు. ఇటీవల తుంగభద్ర నదిపై ఏపీ, కర్ణాటక ప్రభుత్వాలు అక్రమంగా సుమారు 65 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం గల అక్రమ రిజర్వాయర్లు, బ్రిడ్జి కం బరాజ్‌లు నిర్మిస్తుండటంతో నడిగడ్డకు రావాల్సిన తుంగభద్ర జలాలు పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం ఏర్పడింది. ఈ నేపథ్యంలోబుధవారం మాజీ మంత్రులు డాక్టర్ సి.లక్ష్మారెడ్డి , శ్రీనివాస్ గౌడ్ , ఉమ్మడి జిల్లా మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, చిట్టెం రాంమోహన్ రెడ్డి, బీరం హర్షవర్ధన్ రెడ్డి, జైపాల్ యాదవ్, ఎమ్మెల్సీలు చల్లా వెంకట్రామిరెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్, రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆంజనేయ గౌడ్, బీఅర్ఎస్ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ బాసు హన్మంతు నాయుడు, ఇతర నాయకులు కర్ణాటక సరిహద్దుల్లోని రాజోలి బండ డైవర్షన్ స్కీమ్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా రైట్ కెనాల్ నిర్మించడానికి ప్రయత్నిస్తోందని, దీనివల్ల ఆర్‌డీఎస్ ఆయకట్టు పూర్తిగా ఎడారిగా మారే ప్రమాదం ఉందని నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ హక్కులను కోల్పోతుంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని వారు హెచ్చరించారు. గతంలో ఆర్‌డీఎస్ రైతుల కష్టాలను స్వయంగా పాదయాత్ర ద్వారా తెలుసుకున్న తెలంగాణ తొలి సిఎం కేసీఆర్, నాడు ఇచ్చిన మాట ప్రకారం తుమిళ్ల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని ఆదుకున్నారని గుర్తు చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సొంత నియోజకవర్గమైన కొడంగల్ లిఫ్ట్ ప్రాజెక్ట్ కోసం ఏపీ, కర్ణాటకలోని అక్రమ ప్రాజెక్టులకు ఎన్‌వోసీలు ఇచ్చినట్లు తమకు నమ్మదగిన సమాచారం ఉందని నేతలు ఆరోపించారు. అసలు కొడంగల్ లిఫ్ట్ అనేది ఒక అనవసరమైన, పనికిరాని ప్రాజెక్ట్ అని, దానికోసం మెంత్తం ఉమ్మడి మహబూబ్‌నగర్ హక్కులను పణంగా పెట్టడం దుర్మార్గమని మండిపడ్డారు.ఆర్డీయస్ వద్ద ఆంధ్ర, కర్ణాటక ప్రభుత్వాలు నిర్మిస్తున్న అక్రమ ప్రాజెక్టుల వల్ల భవిష్యత్తులో శ్రీశైలం ప్రాజెక్టుకు కూడా నీళ్లు వచ్చే పరిస్థితి ఉండదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి, తక్షణమే ఒక మంత్రుల బృందాన్ని ఆర్‌డీఎస్ పరిశీలనకు పంపాలని, పాలమూరు హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. పాలమూరు గడ్డపై ఒక్క ఎకరా ఎండిపోయినా సహించేది లేదు. నదీ జలాల్లో తెలంగాణకు ఉన్న చట్టబద్ధమైన హక్కుల సాధన కోసం, రైతుల ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ పార్టీ భవిష్యత్తులో క్షేత్రస్థాయిలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తుంది.” అని వారు హెచ్చరించారు.



# ఈదురు గాలుల దాటికి చిరిగిన జాతీయ పతాకం

## తక్షణమే స్పందించి సరిచేయాలని అధికారులకు విజ్ఞప్తి

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 8(ప్రభాత ఉదయం)**

జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలో మంగళవారం సాయంత్రం వీచిన ఈదురు గాలులకు జిల్లా కలెక్టరేట్ ( ఐడీఓసి ఆవరణలో) మన దేశ ప్రతిష్టకు ప్రతీక అయిన జాతీయ త్రివర్ణ పతాకం చిరిగిపోయి రెపరెపలాడుతున్నట్లు స్థానికులు మరియు బాటసారులు గమనించారు. ఐడీఓసిలో వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయాల ఉన్నతా అధికారులు తమ విధులు నిర్వహిస్తున్నారు. జిల్లా కలెక్టర్ తో పాటు అనేక శాఖల ఉన్నతాధికారులు సంచరిస్తున్న చిరిగిన జాతీయ జెండా వైపు చూడకపోవడం విస్మయానికి గురి చేసింది. చిరిగిన జాతీయ పతాకాన్ని అత్యంత గౌరవపూర్వకంగా దించి, దాని స్థానంలో నిబంధనల ప్రకారం నూతన జాతీయ పతాకాన్ని తక్షణమే ఆవిష్కరించాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు. అలాగే, దెబ్బతిన్న పతాకానికి ఫ్లాగ్ కోడ్ నిబంధనల ప్రకారమే అత్యంత గౌరవప్రదంగా వీడ్కోలు పలకాలని గుర్తు చేశారు.



# బస్సు సౌకర్యం కల్పించాలని వినతి .

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 8(ప్రభాత ఉదయం)**

కెటి దొడ్డి మండలంలోని కొండా పురం ,ఇర్కి చెడు ,వెంకట పురం ,పాగుంట గ్రామాలనుండి విద్యార్థులు ,ప్రజలు జిల్లా కేంద్రానికి వస్తుంటరని బస్సు సౌకర్యంలేక ఇబ్బందులు పడుతున్నారని అందుకుగాను బస్సు సౌకర్యం కల్పించాలని ఈరోజు జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బస్ డిపో మేనేజర్ శ్రీధర్ గారికి బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఎక్బోటే , కొండాపురం ఉపసర్పంచ్ ఎర్ర భీమిరెడ్డి మరియు దేవేందర్ రెడ్డి, రంగ రెడ్డి మరియు గ్రామస్తులు వినతిపత్రం అందజేయడం జరిగింది..లి



# వామన్‌పల్లి ప్రభుత్వ పాఠశాల బియ్యంపై అపోహలు నమ్మొద్దు

## విచారణలో నిజాలు వెల్లడించిన అధికారులు

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 8(ప్రభాత ఉదయం)**

ధరూర్ మండలం వామన్ పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి పురుగులు పట్టిన బియ్యం వాడుతున్నారంటూ సోషల్ మీడియాలో వచ్చిన వార్తల్లో ఎలాంటి నిజం లేదని, అది కేవలం ఒక చిన్న పొరపాటు వల్ల జరిగిన అపోహ మాత్రమేనని అధికారులు స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వచ్చిన కథనాలకు స్పందించిన ధరూర్ ఎంఈఓ రవీంద్ర బాబు, సిడీపీఓ రాజేశ్వరీ, ఐసీడీఎస్ సూపర్ వైజర్ సంధ్య, మరియు జిల్లా సివిల్ సప్లై అధికారులు బుధవారం వామన్ పల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, స్థానిక అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి సంయుక్తంగా సమగ్ర విచారణ చేపట్టారు.గద్వాల స్టాక్ పాయింట్ నుండి పాఠశాలకు సరఫరా అయ్యే బియ్యం ఆలస్యం కావడంతో, తాత్కాలికంగా పాఠశాల అవసరాల కోసం స్థానిక అంగన్వాడీ కేంద్రం నుండి బియ్యాన్ని తెప్పించారు. అయితే, అక్కడ ఉన్న మంచి బియ్యం ప్యాకెట్‌కు బదులుగా పొరపాటున పక్కన పెట్టిన పురుగులు పట్టిన బియ్యం ప్యాకెట్ పాఠశాలకు చేరింది.వంట ఏజెన్సీ వారు ఆ ప్యాకెట్ తెరవగానే పురుగులు ఉండటాన్ని గమనించిన ప్రధానోపాధ్యాయులు ముస్తాక్ తక్షణమే స్పందించారు. ఆ ప్యాకెట్‌ను వెనక్కి పంపించి, వెంటనే నాణ్యమైన బియ్యాన్ని తెప్పించి విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని వండించారు. విద్యార్థులకు ఎలాంటి పురుగులు పట్టిన అన్నాన్ని వడ్డించలేదు. వంటగదిలో వెనక్కి పంపేందుకు పక్కన పెట్టిన పురుగులు పట్టిన బియ్యం ప్యాకెట్‌ను ఒక వాహన డ్రైవర్ ఫోటో తీసి, వాస్తవాలు తెలుసుకోకుండా సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం వల్ల ఈ గందరగోళం నెలకొంది అని అధికారుల విచారణలో తేలింది.జిల్లా సివిల్ సప్లై అధికారులు, విద్యాశాఖ అధికారులు పాఠశాల వంటగదిని, ప్రస్తుతం వాడుతున్న బియ్యం నిల్వలను స్వయంగా పరిశీలించారు.విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, ఎలాంటి లోపాలు లేవని నిర్ధారించారు. గ్రామీణులు, తల్లిదండ్రులు సోషల్ మీడియాలో వచ్చే ఇలాంటి అసత్య ప్రచారాలను నమ్మవద్దని అధికారులు కోరారు.